TIMES OF VARTHA (24-08-24)MAA_times of varha main (13-2).qxd 8/24/2024 6:17 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త


తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 24 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 28 | పేజీలు 08 | వెల : 6/-


# ఇంటింటికి ఇంటర్నెట్ !

- రూ.300 లకే ఇంటర్నెట్ !
- 93 లక్షల కుటుంబాలకు ఇవ్వాలనుకుంటున్నాం
- టీ-ఫైబర్‌కు వడ్డీ రహిత రుణం రూ.1,779 కోట్లు అందించాలి
- భారత్ నెట్ 3 ఆర్కిటెక్చర్ డీపీఆర్‌ను ఆమోదించండి
- స్పోర్ట్స్ యూనివర్శిటీకి ఆర్థిక సహాయమివ్వండి :కేంద్ర మంత్రులకు
- సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి



**న్యూఢిల్లీ :** ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడుపుతున్నారు. రాష్ట్రంలోని వివిధ పథకాలకు ఆర్థిక సాయాన్ని అందించాలని కేంద్రాన్ని కోరారు. రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి అంశాలపై కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, మన్ సుఖ్ మాండవీయలతో వరస భేటీల్లో పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిశారు. టి-ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీని కల్పించడం తమ ఉద్దేశమని వివరించారు. 65,500 ప్రభుత్వ సంస్థలకు జీ2జీ (గవర్నమెంట్ టూ గవర్నమెంట్), జీ2సీ (గవర్నమెంట్ టూ సిటీజన్) కనెక్టివిటీ కల్పించడంతో పాటు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల గృహాలు, పట్టణ ప్రాంతాల్లో 30 లక్షల గృహాలకు నెలకు కేవలం రూ. 300కే ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఈ-ఎడ్యుకేషన్ సేవలు అందించాలని తమ ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 300 రైతు వేదికలకు టీ-ఫైబర్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తోందని, సాంఘిక సంక్షేమ పాఠశాలలకూ టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రూ. 1,779 కోట్ల పెట్టుబడులతో ప్రతిపాదించిన టీ-ఫైబర్ ప్రాజెక్టు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ. 530 కోట్లను వివిధ ఆర్థిక సంస్థల ద్వారా సమీకరించిందని కేంద్ర మంత్రి సింధియాకు తెలియజేశారు. మొత్తం పెట్టుబడి వ్యయం రూ. 1,779 కోట్లను యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్ (యూఎస్ఎఫ్ఓ) ద్వారా వడ్డీ లేకుండా దీర్ఘకాలిక రుణంగా ఇవ్వాలని కేంద్ర మంత్రి సింధియాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## భారత్ నెట్ 3 ఆర్కిటెక్చర్‌కు డీపీఆర్‌ను ఆమోదించండి

నేషనల్ ఆప్టికల్ ఫైబర్ నెట్ వర్క్ (ఎన్ఓఎఫ్ఎన్) మొదటి దశ మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి సకాలంలో అందించాలని సీఎం కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఎన్ఓఎఫ్ఎన్ మొదటి దశ లైనియర్ ఆర్కిటెక్చర్ ఆధారంగా

మిగతా 7లో..

# దాడిచేస్తే తిప్పికొడ్తం!

- రైతులకు జవాబు చెప్పలేని దద్దమ్మ రేవంత్‌రెడ్డి
- దమ్ముంటే రుణమాఫీపై పల్లెల్లో చర్చిద్దాం.. రా..!
- సొంతూరిలో మహిళా జర్నలిస్టులపై దాష్టీకమా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**



రుణమాఫీ కాలేదని పోస్టులు పెట్టినా పోలీసులు కేసులు పెడుతున్నారని, దాడులు చేస్తున్నారని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై తాము కూడా అదే పద్ధతిలో స్పందిస్తామని, దాడికి ప్రతిచర్య తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉంచాలని కోరుతూ మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శుక్రవారం డీజీపీ జితేందర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పిరికిపంద పాలన నడుస్తున్నదని, రైతులకు సమాధానం చెప్పలేని చేతకాని దద్దమ్మ సీఎం రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. ఆయనకు పాలన చేతకాదని దుయ్యబట్టారు.

రుణమాఫీ ధర్నాలు చేస్తుంటే రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ఆఖరికి మహిళా జర్నలిస్టులపైనా కాంగ్రెస్ గూండాలు దాడులకు తెగబడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు రుణమాఫీ, రైతు భరోసా పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుండటాన్ని నిరసిస్తూ రాష్ట్రంలోని అన్ని మండల, జిల్లాకేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకత్వంలో రైతు నిరసన కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఆ ధర్నాల్లో పెద్ద సంఖ్యలో రైతులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కార్యకర్తలు పాల్గొన్నారని వెల్లడించారు. ధర్నా రోజు జరిగిన అరాకచకాలపై డీజీపీ జితేందర్‌కు ఆధారాలతో సహా విన్నవించామని వివరించారు.

## పిరికిపంద పాలనకు నిదర్శనం

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో గాదరి కిశోర్ నాయకత్వంలో 500 మందికి పైగా రైతులు శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే.. 50 మంది కిరాయి మూకలు, కాంగ్రెస్ గూండాలు తాగిన మైకంలో పోలీసులతో కలిసి రైతులు ధర్నా చేస్తున్న శిబిరంపై దాడికి తెగబడ్డారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాంబులు, గుడ్లు, రాళ్లు, చెప్పులు వేసి రైతులను తీవ్రంగా అవమానించారని, హింసాయుత వాతావరణాన్ని సృష్టించారని మండిపడ్డారు. 'మా వాళ్లు తిరగబడితే.. ఆ 50 మంది కాంగ్రెస్ గూండాల్లో ఒక్కడూ మిగిలేవాడు కాదు. ప్రజాస్వామ్యంలో హింస సమాధానం కాదు కాబట్టే మా

మిగతా 6లో..

# చర్చలతోనే పరిష్కారం

**మరోసారి స్పష్టం చేసిన భారత్**

**ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో మోడీ భేటీ**

**నాలుగు ఒప్పందాలపై సంతకాలు**



**కీవ్ :** యుద్ధాలు, దాడులతో ఏ సమస్యను శాశ్వతంగా పరిష్కరించుకోలేమని, చర్చలు, సంప్రదింపులు, దౌత్య మార్గాలతోనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఉక్రెయిన్‌లో తొలిసారి పర్యటిస్తున్న ప్రధాని మోడీ, ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు చర్చించారని భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఇరు పక్షాలు ఒక పరిష్కారానికి వచ్చే క్రమంలో కావాలంటే అవసరమైన సాయం అందించడానికి భారత్ సిద్ధంగా వుందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. మోడీ, జెలెన్‌స్కీ సమావేశం అనంతరం కీవ్‌లో జైశంకర్ మీడియాతో మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం బాగా తగ్గిపోయిందని, ఈ నేపథ్యంలో వాణిజ్య సంబంధాలను పునర్నిర్మించేందుకు అంతర్ ప్రభుత్వ సంఘం (ఐజీసి) ఏర్పాటుపై ఇరుదేశాలు దృష్టి సారించాయని అన్నారు. ఈ ఏడాది చివరిలోగా కమిషన్ తొలి సమావేశం జరుగుతుందన్నారు. రష్యా నుండి ఇంధన కొనుగోళ్లు కూడా చర్చకు వచ్చాయన్నారు. ఇంధన మార్కెట్ పరిస్థితులను భారత్ వివరించిందని, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాల రీత్యా ధరలు స్థిరంగా, సహేతుకంగా వుండేలా చూడాలంటే కొన్ని తప్పనిసరి నిర్ణయాలు వుంటాయని చెప్పారు. ఇరువురు నేతలు సవివరమైన, పారదర్శకమైన, నిర్మాణాత్మకమైన చర్చలు జరిపారని జైశంకర్ తెలిపారు. శాంతి ప్రక్రియలో భారత్ పాత్ర వుండాలని ఉక్రెయిన్ కోరుకుంటోందని చెప్పారు. ఎక్కువ సమయం రష్యా-ఉక్రెయిన్ ఘర్షణలపైనే చర్చించారని తెలిపారు. ఇప్పటివరకు భారత్ 17విడతలుగా ఉక్రెయిన్‌కు మానవతా సాయాన్ని అందజేసిందని మంత్రి చెప్పారు.

## నాలుగు ఒప్పందాలు

ఇరు దేశాల మధ్య నాలుగు ఒప్పందాలు కుదిరాయి. వ్యవసాయం, సాంస్కృతిక సహకారం, వైద్య, ఆరోగ్య రంగం, మానవతా సాయం అంశాలకు సంబంధించి కుదిరిన ఒప్పందాలపై మోడీ, జెలెన్‌స్కీ సంతకాలు చేశారు. వాణిజ్యం, ఆర్థిక, రక్షణ, వ్యవసాయ, విద్య తదితర అంశాలపై కూడా చర్చలు జరిగాయి.

మిగతా 2లో..

# నేపాల్‌లో ఘోరం !

- నదిలోకి దూసుకెళ్ళిన యూపీ బస్సు
- 14మంది భారతీయులు మృతి
- బయటపడిన 29మంది



**ఖాట్మండు :** నేపాల్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. భారత పర్యాటకులు ప్రయాణిస్తున్న బస్సు నదిలోకి దూసుకెళ్ళడంతో 14మంది చనిపోయారు. సెంట్రల్ నేపాల్‌లో శుక్రవారం మర్స్యాంగ్డి నదిలో బస్సు పడిపోయింది. ఆ సమయంలో బస్సులో డ్రైవర్, అసిస్టెంట్‌తో సహా 41మంది ప్రయాణికులు వున్నారు. గోరఖ్‌పూర్‌కి చెందిన ఈ బస్సు రిసార్ట్ టౌన్ అయిన పోఖ్రా నుంచి బయలుదేరి రాజధాని ఖాట్మండుకు వెళుతోంది. తన్హన్ జిల్లాలో ఆయినా పహారాలో హైవైపై నుంచి బస్సు నదిలోకి దూసుకువెళ్ళింది. వెంటనే నదిలో పడిన బస్సు నుంచి 29 మందిని కాపాడగలిగారు. "ఈ బస్సు యూపీలో రిజిస్ట్రరైంది. పోఖ్రా నుండి ఖాట్మండు మీదుగా గోరఖ్‌పూర్ వెళుతోంది. 29 మందిని బస్సులో నుంచి వెలికి తీసి ఆస్పత్రికి పంపాం" అని మాత్రమే జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు తెలిపారు. వారి పరిస్థితి ఎలా వుందో వెంటనే తెలియరాలేదు. నేపాల్ విపత్తు నిర్వహణా శిక్షణా స్కూలుకు చెందిన సీనియర్ ఎస్‌పీ మహదేవ్ పౌడల్ నేతృత్వంలో 45మంది సాయుధ పోలీసు బృందం ఈ సహాయక, వెలికితీత చర్యల్లో పాల్గొంది. శుక్రవారం ఉదయం 11.30గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు.

గత నెలలో నేపాల్‌లో పొంగి పొర్లుతున్న త్రిశూలి నదిలో రెండు బస్సులు కొట్టుకు పోయిన ఘటనలో 65 మంది ప్రయాణికులు మరణించారు. దాదాపు వంద కిలోమీటర్ల దూరంలో మృతదేహాలు కనిపించాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు భారతీయుల మృతదేహాలు లభ్యం కాగా, ఇద్దరి ఆచూకీ తెలియరాలేదు. ఎన్‌డీఆర్ఎఫ్‌కి చెందిన 12మంది సభ్యుల బృందం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టినా కొట్టుకుపోయిన ఆ బస్సుల ఆచూకీ దొరకలేదు.

## ఘటనా స్థలానికి యూపీ ప్రభుత్వాధికారులు

తన్హన్ జిల్లాలోని అంబుకరేని ప్రాంతంలో హైవై పై నుంచి 150 మీటర్ల లోతులో నదిలోకి బస్సు పడిపోవడంతో 14 మంది చనిపోయారని, 29 మందిని కాపాడారని నేపాల్ అధికారులు ధృవీకరించారని యూపీ ప్రభుత్వ సహాయ కమిషనర్ నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచారం అందుకోగానే సీనియర్ డివిజనల్ మేనేజర్ సంఘటనా స్థలానికి వెళ్ళారని, సహాయక చర్యల సమన్వయం కోసం ఏడీఎంని నియమించామని చెప్పారు. స్థానిక అధికారులతో మాట్లాడి సమాచారం తెలుసుకుంటున్నామని చెప్పారు. పర్వత ప్రాంతాలు కావడం వల్ల నేపాల్‌లో సాధారణంగా నదులు చాలా వేగంగా, ఒరవడిగా ప్రవహిస్తూ వుంటాయి. గత కొద్ది రోజులుగా భారీ వర్షాలతో వరద నీరు రావడం వల్ల మురికిగా వుండి నదిలో పడినవి కనిపించడం కూడా కష్టంగా వుంటుంది. జూన్‌నుండి సెప్టెంబరు వరకు నేపాల్‌లో భారీ వర్షాలు పడతాయి.

# బఫర్ జోన్‌లో ఉంటే కూల్చేయండి

- నా ఇల్లు, ఫామ్ హౌస్ మీరే వెళ్లి కొలవండి
- కేటీఆర్, హరీశ్‌రావుకు మంత్రి పొంగులేటి సవాల్
- చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్‌కు ఆదేశం..

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**




'నా ఇల్లు, నా ఫామ్ హౌస్' ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉంటే కూల్చేయాలని మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావును రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. హిమయత్‌సాగర్ ప్రాంతంలోని నా ఫామ్‌హౌజ్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందంటూ బీఆర్ఎస్, మీడియా తనపై బురద జల్లుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడికి మీరే వెళ్లి వాటిని కొలవాలనీ, అవి అక్రమమని తేలితే వెంటనే కూల్చేయాలని కోరారు. ఇదే సందర్భంగా హైడ్రా కమిషనర్‌ను కూడా మంత్రి ఆదేశించారు. ఉన్నత లక్ష్యం కోసమే హైడ్రా తీసుకొచ్చామనీ, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలోని నిర్మాణాలకు అనుమతించేది లేదని స్పష్టం చేశారు. అలాంటి కట్టడాలను కూల్చి వేస్తామన్నారు. అక్రమ కట్టడం గత ప్రభుత్వ హయాంలో జరిగిందేనని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, కోదండరెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామంటూ తాము పదే పదే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 18 రాష్ట్రాల రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి, కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని తీసుకొస్తున్నామన్నారు. ఈ చట్టం దేశానికే మోడల్ కాబోతున్నదని తెలిపారు. 'రాష్ట్ర ప్రభుత్వం ఇతర ఖర్చులన్నీ తగ్గించుకుని ప్రజలకు రుణమాఫీ చేసింది. ఇప్పటికే 22 లక్షల మంది రైతులకు రూ.2 లక్షలలోపు రుణాలు మాఫీ చేసింది. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా చేయని విధంగా రుణమాఫీ చేశాం. రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమయ్యాయి. మరో రూ.12 వేల కోట్లు మిగిలిన ఖాతాలో త్వరలోనే వేస్తాం. గత ప్రభుత్వం చేసినట్టుగా తమ ప్రభుత్వం రైతులను మోసం చేయడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను రెండు సార్లు మోసం చేసింది. రూ.లక్ష రుణమాఫీ విడతల వారీగా చేస్తామని చెప్పి ఐదేండ్లలో కూడా చేయకుండా ఎన్నికల ముందు కొందరికే రుణమాఫీ చేసింది. చేసిన మంచి పనిని కూడా తాము ప్రచారం చేసుకోలేదు. కేసీఆర్, కేటీఆర్ ప్రచారం కోసం రూ.వేల కోట్లు వృథా చేసినట్టుగా తాము చేయలేదు' అని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేశామని తెలిపారు. రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్నప్పటికీ హామీలు అమలు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటికి రాష్ట్రం రూ.7.19 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని గుర్తు చేశారు. ఉచిత విద్యుత్ కోసం రూ.42 లక్షల దరఖాస్తులు మాత్రమే సరిగా ఉన్నట్టు తెలిపారు. తప్పులు సవరించి మరో 7 లక్షల మందికిపైగా ఉచిత విద్యుత్ వర్తింపజేస్తామన్నారు. ఉచిత కరెంట్, గ్యాస్ రాయితీ లబ్దిదారుల సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉందన్నారు. దరఖాస్తుల్లో తప్పులు సవరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతున్నదని తెలిపారు. వ్యవసాయ రుణం రూ.2 లక్షలకు పైగా ఉన్నవారి ఖాతాల్లో నిధులు వేయలేదనీ, ఆ పైన ఉన్న మొత్తాన్ని రైతులు చెల్లించాలని కోరారు.

TIMES OF VARTHA (24-08-24)MAA_times of varha main (13-2).qxd 8/24/2024 6:17 AM Page 2



## సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ ఎన్నిక...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరం ప్రాంగణంలో గ్రామపెద్దలు, యువకులు సమావేశం నిర్వహించి సార్వజనిక్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. సార్వజనిక్ కమిటీ అధ్యక్షులుగా శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా తాడు మహేష్, కోశాధికారిగా గంగుల దేవిదాస్ లను, మిగతా సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బాగారెడ్డి యాదవ్, సూర్యప్రకాష్, మున్సిపల్ కౌన్సిలర్ పిట్ల సత్యం,హరికాంత్ చారి, బీర్కూర్ శంకర్,గుండెడి శంకర్,రాములు,శివ గౌడ్, సింధి విజయ్, రాములు యాదవ్,అశోక్ రెడ్డి,పవన్, కిరణ్,రుద్ర సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## నాందేడ్ బిజెపి ముఖ్య నాయకుల సమావేశంలో ఎంపీ ధర్మపురి అరవింద్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కేంద్రంలో నాందేడ్ జిల్లా ప్రభారి హొదాలో ఏర్పాటు చేసిన 9 అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్య నాయకుల సమావేశంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పాల్గొన్నారు.రానున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకుల ఆధ్వర్యంలో ఎంపీ అరవిందును ఘనంగా సన్మానించారు.ఎంపీ అరవింద్ తోపాటు మహారాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి అశోక్ చవాన్, రాజ్యసభ సభ్యుడు మరట్వాడ ప్రభారీ భాగవత్ జీ కరాడ్, మరట్వాడ విభాగ సంఘటన మంత్రి సంజయ్ జీ కౌడ్గే, మాజీ పార్లమెంట్ సభ్యుడు ప్రతాప్ రావు, పాటిల్ చిక్లీకర్, శ్రీ రామ్ పాటిల్ రాథోళీకర్, దేవిదాస్ రాథోడ్, నాందేడ్ దక్షిణ, ఉత్తర జిల్లాల అధ్యక్షుడు సంతుల్ రావ్ హంబరడే, కిషోర్ దేశ్ ముఖ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పూనమ్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

## 31మంది గర్భిణీలకు సామూహిక సీమంతం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రి ఆడిటోరియం భవనంలో లయన్స్ క్లబ్ అయ్యప్ప సేవ ఆధ్వర్యంలో సామూహిక సీమంతం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని కొత్తపల్లి నవిత,తన్నీరు రాజ్యలక్ష్మి ల ఆర్థిక సహకారంతో బోధన్ పట్టణ, మండలాలకు చెందిన 31 మంది పేద గర్భిణీ మహిళలకు సీమంతం కార్యక్రమం ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్స్ ఇంటర్నేషనల్ 320 జిల్లా మాజీ గవర్నర్ వేమూరి లక్ష్మి చేతుల మీదుగా గర్భిణీ మహిళలకు సారె, పండ్లు అందించారు. ఈ సందర్భంగా వేమూరి లక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ మహిళకు సీమంతం చేస్తే తల్లి సౌభాగ్యంతో, పుట్ట బోయే బిడ్డ సంక్షేమంగా ఉంటారని తెలిపారు. ప్రతి గర్భిణీ మహిళకు సీమంతం కార్యక్రమం వారి వారి కుటుంబ సభ్యులు చేస్తుంటారని, పేద గర్భిణీలకు ఆర్థిక భారం కాకుండా లయన్స్ క్లబ్ అయ్యప్ప సేవ ఆధ్వర్యంలో సీమంతం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. 320లో ఇలాంటి కార్యక్రమం చేపట్టడం మొదటి సారని, ఇది హర్షించదగ్గదన్నారు. ఈ సందర్బంగా లయన్స్ క్లబ్ అయ్యప్ప సేవ ఆధ్వర్యంలో మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్లు భారతి, సమద్, నవిత, క్లబ్ అధ్యక్షులు సుబ్బారావు,కార్యదర్శి పోశెట్టి, కోశాధికారి శ్రీకాంత్,లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు బసవేశ్వర రావు, శ్యాంసుందర్ పహడే, సూర్యనారాయణ, ఆదినారాయణ రెడ్డి, అంజనాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## చర్చలతోనే పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)..

సామరస్య సమాజ నిర్మాణానికి శాంతి కీలకమని మహాత్ముడు ఇచ్చిన సందేశం ఈనాటికీ కాలానుగుణ్యమైందని మోడీ వ్యాఖ్యానించారు. ఆదర్శాలు, విలువలు సార్వజనీనమైనవని, లక్ష లాదిమందికి ఆశాకిరణం వంటివన్నారు. మానవాళికి ఆయన చూపిన మార్గంలోనే మనం దరం పయనించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు మోడీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

### మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తా - సంస్థాన్ నారాయణపురం

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుపేద ఆడబిడ్డ పెండ్లికి అండగా నిలబడి మరోసారి మానవత్వం చాటుకున్నారు. నారాయణపురం మండలంలోని జనగాం గ్రామానికి చెందిన అనమోని లింగస్వామి కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.. లింగస్వామి కూతురు వివాహం శుక్రవారం చౌటుప్పల్ లోని జయశ్రీ గార్డెన్లో జరిగింది. వివాహానికి హాజరైన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుపేద ఆడబిడ్డ పెండ్లికి రూ . 50వేల ఆర్థిక సహాయం అందజేశారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

### ప్రధానోపాధ్యాయులు రమణారావు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.రమణరావు సూచించారు. శుక్రవారం ఆగష్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవమును పురస్కరించుకొని వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భముగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పర్వత రమణారావు మాట్లాడుతూ.రానున్న రోజులలో విజ్ఞాన శాస్త్రానిదే పెద్దపీట అని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తమచుట్టూ ఉన్న మూఢవిశ్వాసాలను వీడి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేక దినోత్సవాన్ని పురస్కరించుకొని చంద్రయాన్ 1,2,3లపై విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖనం, పోస్టర్ తయారు. మొదలైన పోటీలను నిర్వహించి, పర్యవేక్షించారు. పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు మనుజేందర్ రెడ్డి, కళ్యాణి మాట్లాడుతూ...



ఎదుగుతున్న భారతములో విద్యార్థుల పాత్ర ఆవశ్యమని, ఇప్పుడిప్పుడే భారత అంతరిక్ష పరిశోధనలు ఉపందుకొన్నాయని, చంద్రయాన్ 1,2,3లతో నిరూపణ అయిందని తెలిపారు. త్వరలోనే అంతరిక్షములో, చంద్ర మండలములో కాలు మోపుతామని, ఇంకా మంగళ్యాన్, ఆదిత్య మిషన్ వంటి ప్రాజెక్టులు ప్రపంచంలోనే పేరు గడించాయని, చంద్రునిపై విక్రమ్ లాండర్ను సురక్షితంగా దింపిన సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకొంటున్నామన్నారు. ఇదోక మైలురాయి మాత్రమేనని, మరెంతో



సాధించవలసి ఉన్నదని తెలియజేశారు. ఈ సందర్భముగా విద్యార్థులు తయారుచేసిన పోస్టర్లు, మోడళ్లను ప్రదర్శించి, విజేతలను ఎంపిక చేసారు. ఈ కార్య క్రమములో ఉపాధ్యాయులు అనిల్ కుమార్,వాణి, అశోక్, కుమారస్వామి, రజని, ప్రియదర్శిని, దేవయ్య, రాజేశ్వర్ రావు,లలిత్ కుమార్, సునీత, నర్సింగరావు, కుమార స్వామి, జయాంజలి తదితరులు పాల్గొన్నారు.

## అద్దాలు ఎత్తుకెళ్లారు..తిరిగి మళ్ళీ యధా స్థానానికి చేర్చారు

### వార్త కథనాలకు విశేష స్పందన



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మూలమలుపులతో జనం ఇబ్బందులు పడుతున్నారని గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ శ్రీ గురుజి ఆధ్వర్యంలో కల్కి మిషన్ సహకారంతో ప్రమాదాలు జరగకుండా మూల మలుపుల దగ్గర అద్దాలు వేసి ఉండగా వాటిని గత వారం క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లి పోయారని వార్త శీర్షికలలో కథనాలు రావడంతో వెంటనే తీసుకెళ్లిపోయిన వారే మళ్లీ తిరిగి యధా స్థానంలో ఆ అద్దాలను అమర్చి వెళ్లిపోయారు,ఆ అద్దాలపై కొంచెం ఘాటు కాట్లు ఉండడంతో ఆ అద్దాలను తీసుకెళ్లిన వారే మళ్ళీ పెట్టి వెళ్లారని గుర్తించారు,ఇలాంటి పనులు చేయడం సరైనది కాదనీ విచిత్రంగా కనిపించింది,గ్రామాల్లో వెంటనే పోలీస్ వారు ఇలాంటి సంఘటనలు మరొకరు చేయకుండా చూడాలన్నారు,వార్త కథనాల ద్వారా శీర్షికలో ప్రచురించిన మీడియా సోదరులకు ధన్యవాదాలు తెలిపారు..

## వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన అయిటీ పాముల గాలయ్య- సావిత్రమ్మ దంపతుల కుమారుడు నరేష్ గౌడ్- సుమలత దంపతుల వివాహం జైహింద్ ఫంక్షన్ హాల్లో వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నరసింహ, వట్టి కోటి శేఖర్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, ఎన్టీవీ రిపోర్టర్ పాలకూర యాదయ్య గౌడ్, తండా వెంకటేష్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు బద్దం యాదయ్య గౌడ్, దూసరి వెంకటేష్ గౌడ్, విడం సాయి కిషోర్ నేత, మారగోని శంకర్ గౌడ్,అయిటిపాముల అంజయ్య, లింగస్వామి, చిలువేరు సైదులు, కొండ వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జనగాం హైస్కూల్ లో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్సై జగన్

### పాఠశాలను భవిష్యత్తు తరాలకోసం కాపాడుకుందాం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



చదువుకున్న పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందని సంస్థాన్ నారాయణ పురంజగన్ అన్నారు. మండలంలోని జనగాం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో, పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్సై జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన గ్రామ యువకులు, ప్రజలు పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పాఠశాల ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంతోమంది మేధావులను అందించిన పాఠశాలను, భవిష్యత్తు తరాలకోసం కాపాడుకోవాల్సిన అవసరం వుందన్నారు. హెడ్ మాస్టర్ ఉదయ మేడం మాట్లాడుతూ పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయ బృందం కూడా తమవంతు కృషి చేసి మంచి ఫలితాలు వచ్చే విధంగా తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## డైరీ చైర్మన్‌గా ఎన్నికైన గుత్తా అమిత్ రెడ్డికి శుభాకాంక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

డైరీ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ గా ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థకు చైర్మన్ గా ఎన్నికైన గుత్తా అమిత్ రెడ్డిని యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల నాయకులు శుక్రవారం రోజున హైదరాబాదులో వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు, గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు,బద్దం వెంకట్ రెడ్డి,గుదే లింగస్వామి,చీలివేరు రమేష్, చౌటుప్పల్ శ్రీ మల్లికార్జున స్వామి అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్, ఆవుల రాజు యాదవ్ పాల్గొన్నారు..

# ఇందిరా మహిళా శక్తిలో ప్రతిభను చాటాలి

### మహిళా శక్తిలో వర్ధన్నపేట ముందుండాలి

### మహిళా శక్తి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

### డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మునిగాల దయాకర్

టైమ్స్ ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

మహిళా సంఘాల సభ్యులను వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి పరచాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలలో వర్ధన్నపేట మహిళలు తమ ప్రతిభను చాటి, జిల్లాలో ముందు వరుసలో నిలవాలని డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మునిగాల దయాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో కావేరి గ్రామైక్య సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి మొబైల్ క్యాంటీన్ సన్నాహక సమావేశానికి ఆయన హాజరై, నిర్వాహకులతో మాట్లాడి, విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళా శక్తి మొబైల్ క్యాంటీన్ కు అవసరమగు పెట్టుబడినీ అందించుటకు కృషి చేస్తామన్నారు. ఇల్లంద మహిళలు మహిళా శక్తి



కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని, జిల్లాలో అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ హెచ్ఆర్ ఏపిఎం ధర్మేందర్, సీసీ గోలి కొమురయ్య, వివో ప్రతినిధులు స్వప్న, మాధవి, వివోఏలు రమ్య, శోభ, కత్తి స్రవంతి, రమా, శ్రీమణికంఠ స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాలల్లో మనువాదుల సంఖ్య పెరిగిందన్న మందకృష్ణ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి

### అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్ట గాలిభ్ రోషన్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

హైదరాబాదులో బుధవారం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో క్రాస్ టాక్ విత్ మందకృష్ణ జర్నలిస్టులతో ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ,మాల సామాజికవర్గాన్ని ఉద్దేశించి మేధావివర్గం, రాజకీయ నాయకుల్లో మనువాదుల సంఖ్య ఎక్కువ అయ్యిందన్న వ్యాఖ్యలను వెంటనే వెనక్కితీసుకోవాలని.సంస్థాన్ నారాయణపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్ట గాలిభ్ రోషన్ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ మాల సామాజికవర్గంలోని మేధావి వర్గం,రాజకీయ నాయకులు సబండ వర్గాల ప్రజల సంక్షేమం కోసం, ఎన్నో ఉద్యమాలు చేశారని. పేదప్రజల జీవితాల్లో, అణగారిన వర్గాల ప్రజల్లో, పేదరికం, అంటరానితనంపై తిరుగులేని పోరాటం చేసి



పేదప్రజల పక్షాన వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంతో కృషి చేశారని, వాళ్లు కేవలం మాల సామాజికవర్గనికే తమ మేధస్సును ఉపయోగించలేదని సబండ వర్గాల భాగు కొరకు జీవితాలనే త్యాగం చేసిన చరిత్ర మాలసామాజిక వర్గ మేధావివర్గానికి ఉన్నదన్న విషయం ఈ సందర్భంగా గుర్తుచేశారు.మందకృష్ణ మాదిగ.మాల సామాజిక వర్గంలోని మేధావివర్గం, రాజకీయ నాయకులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని.మీ కుల ప్రయోజనాల కొరకు మీరు చేసే పోరాటం ఫలించాలనే ప్రక్రియలో.మా మాల సామాజిక వర్గాన్ని, మేధావివర్గాన్ని, రాజకీయ నాయకుల్ని అవమానపరుస్తు, అగౌరవపరుస్తూ మాట్లాడే విధానాన్ని మార్చుకోవాలని తెలిపారు. మాలల్లో మనువాదుల సంఖ్య ఎక్కువ అయిందన్న అట్టి వ్యాఖ్యలను వెంటనే మందకృష్ణ మాదిగ ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునవృతమైతే, క్షమించేదిలేదని హెచ్చరించారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
24-08-2024


# బిజెపి రైతు దీక్షను విజయవంతం చేయాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రొటేషన్ చక్రవర్తి**

**బిజెపిలో టిఆర్ఎస్ విలీనం ఎప్పటికీ సాధ్యం కాదు**

**విలేకరుల సమావేశంలో ఎంపీ ధర్మపురి అరవింద్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న రైతు దీక్షను జయప్రదం చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రొటేషన్ చక్రవర్తి అని కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి రైతులను, మహిళలను మోసం చేసి నట్టేట ముంచిందని ఆయన అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కేవలం 30 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి రూ.2 లక్షలు రైతులు ముందు చెల్లించాక ఇంకా ప్రభుత్వం ఇచ్చే రుణమాఫీ ఏమిటన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రొటేషన్ చక్రవర్తి అంటూ నిజామాబాద్ ఎంపీ ధర్మపూరి అర్వింద్ వాఖ్యలు చేశారు. ఆనాడు కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రుణమాఫీ చేసిన తీరు అభినందనీయమని,కాని ప్రస్తుతం ప్రజల్లో ప్రభుత్వ తీరుపై రోజురోజుకీ అసహనం పెరుగుతుందన్నారు. కేసీఆర్ లాగే రేవంత్ కూడా అబద్ధాలు చెబుతూ కాలం వెల్లదీస్తున్నారన్నారు. రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి తలపెట్టిన రేపటి రైతు దీక్షను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. టిఅరెస్ బీజేపీలో విలీనం అవటం ఎప్పటికి సాధ్యం కాదని అన్నారు.రాష్ట్రంలో బిజెపిలోకి టిఆర్ఎస్ పార్టీని విలీనంపై స్పందిస్తూ టిఅరెస్ ని దగ్గరకి రానిచ్చే ప్రసక్తే లేద అన్నారు. టిఅరెస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారని,టి ఆర్ ఎస్ కాంగ్రెస్ లో విలీనం అయినట్లే అని అన్నారు.పార్టీని గెలిపించేవారిని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని,పార్టీ అభ్యున్నతి కోసం పని చేసే వారికి, పార్టీ సిద్ధాంతాలను పార్టీ విలువలకు కట్టుబడి పని చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించే వారికి రాష్ట్ర బాధ్యతలు అప్పగించాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి,జిల్లా కార్యదర్శి న్యాలం రాజు, పోతన్కర్ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

## ముద్దసాని కిరణ్ రెడ్డి సొంత నిధులతో గ్రామ ప్రజలకు వాటర్ క్యాన్లు పంపిణీ నిర్వహణ



టైమ్స్ అఫ్ వార్త వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో కీర్తిశేషులు ముద్దసాని శైలేష్ రెడ్డివారి జ్ఞాపకార్థం. వాటర్ క్యాన్లు పంపిణీ కార్యక్రమం కిరణ్‌రెడ్డి యువసేన మొగిలిపాక ఆధ్వర్యంలో మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి వాటర్ క్యాన్లను గ్రామ ప్రజలకు సొంత నిధులతో అందజేసినారు. ముద్దసాని కిరణ్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో ఆంజనేయస్వామి గుడి దగ్గర .ఇంతకు ముందు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఇచ్చిన వాటర్ ఫిల్టర్ను రిపేర్ చేయించి. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మంచినీళ్లు ఏర్పాటు చేస్తామని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య. గ్రామ శాఖ అధ్యక్షులు భీమనబోయిన బుచ్చయ్య .మాజీ ఉపసర్పంచ్ వెలుసోజు విష్ణు చారి.పిఎసిఎస్ వైస్ చైర్మన్ అరూరు బుచ్చయ్య. మాజీ ఎంపీటీసీ రమేష్. ఐదో వార్డు సభ్యులు జడిగే సత్యరాములు. బాలు.మరియు కిరణ్ రెడ్డి యువసేన కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గత రెండు రోజుల క్రితం నిజామాబాద్ నగరంలో గల ఆనంద్ నగర్ ప్రాంతంలో కాలువలో పడి రెండేళ్ల చిన్నారి అనన్య మృతి చెందిన విషయం తెలుసుకున్న నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆదేశానుసారం నగర సీనియర్ నాయకుల బృందం బాధిత చిన్నారి అనన్య కుటుంబ సభ్యులైన తల్లి పూజ, తండ్రి మారుతీ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. అదేవిధంగా భవిష్యత్ లో మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా బాధితులకు ఎదురయ్యే సమస్యలకు అన్ని విధాల పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా కూడా ఆర్థిక సాయం అందే విధంగా అన్ని విధాల కృషి చేస్తామని గణేష్ దిగాల మాటగా వారికి ధైర్యం చెప్పి కొంత ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో.. ప్రభాకర్ రెడ్డి, మాజీ నుడా ఛైర్మన్, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, సీనియర్ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, సూదాం రవి చందర్, సత్యప్రకాష్, ఎనగందుల మురళి, విక్రమ్ గౌడ్, జగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యవసాయ సలహాదారున్ని సన్మానించిన మునురుకాపు సంఘం ప్రతినిధులు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మాజీ మంత్రి , మాజీ సభాపతి, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కి తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహా దారునిగా నియమితులైనందుకు తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్ రాజ్ ని మున్నూరు కాపు అధ్యక్షులు కొట్టం గంగాధర్ ,మాజీ వార్డ్ సభ్యులు కార్యదర్శి బిట్ల సూరి ,అధికార ప్రతినిధి గుడల నగేష్‌లు కలిసి శుక్రవారం ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం అభినందనలు,శుభాకాంక్షలు, తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు, తదితరులు,పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని బోధన్ పట్టణానికి చెందిన 93మందికి 25,90,500, బోధన్ మండలానికి చెందిన 59మందికి 25,90,500, సాలూర మండలానికి చెందిన 40 మందికి 1,057,500, ఎడపల్లి మండలానికి చెందిన 65 మందికి 14,52,500, రెంజల్ మండలానికి చెందిన 79 మందికి 18,91,500, నవిపేట మండలానికి చెందిన 78మందికి 16,61,500 మొత్తం 436మందికి గాను 1,19,53,500 రూపాయల చెక్కులను బాధిత కుటుంబీకులకు అందించారు. ఈ సందర్భంగా శుక్రవారం బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, మీర్ నజీర్ అలీ, పట్టణ అధ్యక్షులు పాషా, మండల పరిషత్ కార్యాలయంలో టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి, అల్లే రమేష్ లు చెక్కులను పంపిణీ చేశారు.



## పలు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం..




టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలంలో ప్రొద్దుటూరు,రైల్వే కాలనీ,లచ్చగూడెం, కోమట్ల గూడెం,రామ కృష్ణాపురం,తిరుమలాపురం గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాన్ని వైద్యాధికారి ఆల్తాఫ్ ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడే,ది వాటర్ ఇంగు,పరిసర పరిశుభ్రత పై ఆరోగ్య విద్య జరపడం జరిగింది .మండలంలో పల్లె దవఖాన డాక్టర్లు వెంకటేశ్వర్లు, సోయల్ వేణుమాధవ్,సుప్రియ తబుసం సూపర్వైజర్లు వీరేందర్,కృష్ణారావు,మధుమై, సిస్టర్లు సుజాత,రేణుక,రాజమ్మ,జయమ్మ,పద్మావతి పాల్గొన్నారు.

## సిపిఎస్ ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆర్‌డిఓ వినతి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు శుక్రవారం బాన్సువాడ ఆర్ డి ఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఎస్ సీపీఎస్ఈ యు జిల్లా ఉపాధ్యక్షులు విట్టల్ యాదవ్ మాట్లాడుతూ 2004 తర్వాత ఉద్యోగంలోకి వచ్చిన ఉద్యోగ ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానం ఒక శాపంలా మారిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో 28 కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేని పెస్టోలో పొందుపరిచిన విధంగా పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.





## నగరేశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంలోయాదవ సంఘం, నగరేశ్వరా ఆలయ విగ్రహ ప్రతిష్టాపన చెసిన మాజీ మంత్రి ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహదారుడు,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాల్ రాజ్. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయినిశంకర్ , డీసీసీ డెలిగేట్ కాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ సానెపు గంగారం , మాజీ ఎంపీపీ విజయ్ ప్రకాష్ మాజీ ఎంపీపీ రఘు , మాజీ సర్పంచ్ అవారి గంగారాం , ఆరిప్ , రఘు , సాహెబ్రావు , మాజీ ఎంపీటీసీ సందీప్ పటేల్ ,హన్మండ్లు సార్ , తదితర యాదవ్ సంఘం , ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, రీజినల్ ఇన్చార్జిగా కండెల సుమన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలతో కూడిన రీజినల్ ఇన్చార్జిగా కూడా కండెల సుమన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆయనను నియమిస్తున్నట్లు వెల్లడించారు.పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం రీజియన్ లో పార్టీ నిర్మాణం కార్య క్రమాలను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలియజేశా. గత 12 సంవత్సరాలుగా ధర్మ సమాజ్ పార్టీ సామాజిక, సాంస్కృతిక ఉద్యమంలో జిల్లా కన్వీనర్ గా, ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన సుమన్ ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ కు ధన్యవాదాలు తెలిపారు.

## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో రాందేవ్ రావు హాస్పటల్ ముందంజ

**రాబోయే కాలంలో మహిళలను గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి విముక్తులను చేయడమే లక్ష్యం... డాక్టర్ ఛాయాదేవి**

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన.. సీఈఓ డాక్టర్ యోబు**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ దిశగా రాందేవ్ రావు హాస్పటల్ ముందంజ, గత సంవత్సరం రాందేవ్ రావు హాస్పటల్లో డాక్టర్ ఛాయా దేవి ( అబ్స్ట్రిక్ అండ్ గైనకాలజీ హెచ్ఓడి ) చేతుల మీదగా హెచ్ పి వి ఫ్రీ వాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభమై ఏడాది గడిచినది. ఈ సంవత్సర కాలంలో సుమారు 1500 మంది, 9 నుంచి 14 సంవత్సరాల పిల్లలకు ఉచితంగా, ఈ వ్యాక్సినేషన్ అందించడం జరిగింది. దీనిలో భాగంగా రాందేవరావ్ హాస్పటల్లో భారీ ఎత్తున ఫ్రీ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుముదిని దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు, యాజమాన్యం పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం మీరా రావు, రాందేవ్ రావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, డాక్టర్ ఛాయాదేవి , సీఈఓ డాక్టర్ యోబు , నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ అపర్ణ, వైస్ ప్రిన్సిపల్ సెలీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఛాయాదేవి మాట్లాడుతూ సరైన అవగాహన లేకపోవడం వలన ఎంతో మంది మహిళలు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ బారిన పడుతున్నారని రాబోతున్న కాలంలో మహిళలను గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి విముక్తులను చేయడమే మన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంతగానో సహకరిస్తున్నటువంటి హాస్పటల్ యాజమాన్యం విక్రం దేవ్, మీరా రావు, అపర్ణ, ప్రశాంత్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ సమాజంలో ఒక గొప్ప మార్పు కోసం ఎంతగానో కృషి చేస్తున్నటువంటి డాక్టర్ ఛాయాదేవి కి అభినందనలు తెలిపారు అలాగే హాస్పిటల్ యాజమాన్యం యొక్క సహకారం ఎల్లప్పుడూ తమకు ఉండే విధంగా డాక్టర్ కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజ్ లోని 50 మంది విద్యార్థినులకు ఫ్రీగా వ్యాక్సినేషన్ అందించడం జరిగింది. నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ అపర్ణ, వైస్ ప్రిన్సిపల్ సెలీనా, ఈ సందర్భంగా తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి గొప్ప సంస్థకు అనుసంధానంగా ఉన్న కుముదుని దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు, అలాగే ఈ ఫ్రీ వాక్సినేషన్ ద్వారా ఆడవారికి రాబోతున్న తరాలలో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నుంచి కాపాడగలమని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి రాందేవ్ రా హాస్పిటల్ యాజమాన్యానికి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వారు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపర్డెంట్ మేరీ డేవిడ్ , డ్యూటీ డాక్టర్స్ డాక్టర్ శృతి, డాక్టర్ ప్రిన్సి, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ అనూష, డాక్టర్ నవ్య, నర్సింగ్ ఇన్చార్జులు, అడ్మిన్ మేనేజర్లు కల్పన, రమ,శ్రవణ్ రెడ్డి, క్రాంతి కుమార్, భారతి, శ్రీనివాసరావు, సురేష్, రాజు, రుద్ర సుగుణరావు, నాగేంద్ర, రణదీప్, రవీంద్ర,లలిత, యాస్మిన్, తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఎల్ఆర్ఎస్ పనితీరును పరిశీలించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడలో ఎల్ఆర్ఎస్ చేయు విధానాన్ని క్షేత్రస్థాయిలో శుక్రవారం పరిశీలించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్. ఆయన వెంట బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, తహశీల్దార్ వరప్రసాద్, ఇరిగేషన్ ఎఇ గజనంద్, తదితరులు, ఉన్నారు.

TIMES OF VARTHA (24-08-24)MAA_times of varha main (13-2).qxd 8/24/2024 6:17 AM Page 4



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
24-08-2024



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



టైమ్స్ ఆఫ్ వార్త -మందమర్రి

యువత మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు ఆకర్షితులై, వాటికి బానిసలై, బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, మదర్ థెరిస్సా పాఠశాల డైరెక్టర్ ఎన్జీవో భువనేశ్వరి సూచించారు. శుక్రవారం మదర్ థెరిస్సా పాఠశాలలో యువత మత్తు పదార్థం దూరంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించగా, ఈ కార్యక్రమానికి పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పాఠశాల డైరెక్టర్ ఎన్జీవో భువనేశ్వరి లు మాట్లాడుతూ, గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలై, ఎంతోమంది జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం వల్ల మెరుగైన సమాజం నిర్మించవచ్చునని, తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చ వచ్చునని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని, జీవితంలో మంచి స్థానంలో స్థిరపడాలని, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని, ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మత్తుకు బానిసలు కావడం వల్ల సమాజంలో అనర్థాలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఎన్జీవో సభ్యుడు దేవరాజ్ మాధవన్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం




సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

హన్మకొండ లో జరుగుతున్న సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో మేడ్చల్ జిల్లా తరపున పార్టీ రిపోర్ట్ ను ప్రవేశపెడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్నీ బీజేపీ నాయకులు వక్రీకరిస్తూ కేవలం సర్దార్ వల్లభాయ్ పటేల్ వల్లే వచ్చిందని ప్రచారం చేస్తున్నారని కానీ పటేల్ సైన్యం కమ్యూనిస్టులను చంపి రజాకార్ల నాయకుడు కాశిం రజ్వి పాకిస్తాన్ పరిపోయేలా చేసి, నిజాం తెలంగాణ ప్రజలను హింసించి,బట్టలు విప్పి బతుకమ్మ ఆడించిండు అని ప్రచారం చేస్తు, ఆనిజాం ను దేశ్ ప్రముక్కగా పదవి ఇచ్చి,పారితోషకం ఇచ్చి న సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎలా తెలంగాణ ప్రజలకు న్యాయం చేసారని ప్రశ్నించారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపి 4500 మంది కార్యకర్తల బలిదానాలు ఇచ్చి, 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సీపీఐ కె ఉందన్నారు. నేటికి తెలంగాణ పలు జిల్లాల్లో వీరులను స్మరించుకుంటారని ఈ విషయాన్ని ప్రజల్లోకి వెళ్లేలా సాయుధ పోరాట వారోత్సవాలను మరింత ఉత్సాహంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా జాతీయ కార్యదర్శి నారాయణ,మాజీ రాజ్యసభ సభ్యులు అజీజ్ పాషా,రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ



తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టులు

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతురాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలోఈ నెల 25న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా 3వ మహాసభల విజయవంతానికి కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా సభ్యత్వనమోదు కార్యక్రమం కొనసాగుతున్నదని సంఘం నాయకులు ఓరుగంటి సుభాష్, వంగాల వెంకన్నలు అన్నారు. జిల్లా కమిటీ ఆదేశాల అనుసారం కరపత్రం ఆవిష్కరించి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు. గత 10 సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా వున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అన్నారు. సంఘానికి జిల్లాలో జర్నలిస్టులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ అధిక సంఖ్యలో జర్నలిస్ట్ ల సభ్యత్వాలు కొనసాగుతున్నాయన్నారు. జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కరమే ప్రధాన ఎజెండా గా,ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్ కి ఇళ్ల స్థలాల సాధన లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డుల జారీకి గవర్నమెంట్ను డిమాండ్ చేస్తూ ఈ నెల 25న జిల్లా కేంద్రంలో జరగనున్న జిల్లా మహాసభను విజయవతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల అశోక్, గుండ గాని జమున, పోతరాజు వెంకన్న, పెండెం శశిధర్ , అబ్బ గాని వేణు, గుండ గాని క్రాంతి , వెలుగు సైదులుహోతదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో కార్పొరేట్ జిఎం మోహన్ రెడ్డికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి




సింగరేణి కార్పొరేట్ సీఎంసి జిఎంగా విధులు నిర్వహిస్తూ, ఆగస్టు 31న పదవీ విరమణ పొందబోతున్న కార్పొరేట్ జిఎం మోహన్ రెడ్డిని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు)నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఏరియాకు విచ్చేసిన కార్పొరేట్ జిఎం మోహన్ రెడ్డిని ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ, కార్పొరేట్ జిఎం మోహన్ రెడ్డి ఏరియా జిఎం గా విధులు నిర్వహిస్తున్నప్పుడు నిజాయితీగల అధికారిగా పేరు ఘడించడంతోపాటు, కార్మికుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేశారని వారి సేవలను కొనియాడారు. ఏరియా జిఎం గా మోహన్ రెడ్డి పనిచేసిన సమయంలో కార్మికుల హెచ్ఆర్ఏ సమస్య పరిష్కారానికి కృషి చేసి, క్వార్టర్ లేని కార్మికులకు హెచ్ఆర్ఏ ఇప్పించడంలో మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేశారన్నారు. ఏరియాలో అతి తక్కువ కాలమే పని చేసిన, ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా నిజాయితీగా, కార్మికుల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందని ఆయన సేవలను కొనియాడారు. రాజకీయ జోక్యం తో ఆయనను ఏరియా నుండి బదిలీ చేయగా, ఆయన బదిలీ నిలిపి వేయాలని జేఏసీ గా ఏర్పడి పోరాటం చేసిన, అప్పుడు యాజమాన్యం స్పందించలేదని, ఇటువంటి అధికారుల అవసరం సింగరేణికి ఎంతైనా ఉందని, ఇలాంటి వారు కార్మికుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట్ స్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, నాయకులు రామగిరి రామస్వామి, వివిధ గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు బేతి భరత్, ఆసిఫ్, చైతన్య రెడ్డి, సందీప్, సంతోష్, సంపత్, తిరుపతి, ప్రశాంత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## నజియా ఇలాయి ఖాన్, రామగిరి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ముస్లిం మైనార్టీ సభ్యుల ఆందోళన




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

మహారాష్ట్ర నాసిక్లో మమ్మద్ ప్రవక్త గురించి తప్పుగా మాట్లాడిన నజియా ఇలాయి ఖాన్, రామ్ గిరిలను తక్షణమే అరెస్టు చేయాలని శుక్రవారం బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ముస్లిం సోదరులు ఏకమై భారీగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో ధర్మకి దిగారు. ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని అరెస్టు చేసి శిక్షించే వరకు ఇలాగే ధర్నాలు చేస్తామని ముస్లిం మైనార్టీ సోదరులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగు ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతన్నలకు సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు అధికంగా పండాలని భగవంతుని ప్రార్థించారు. అదేవిధంగా తెలంగాణ రైతన్నలకు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తానన్నా హామీ నేరవేర్చేలా కాంగ్రెస్ నాయకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ది కల్పించాలని ఏడుకొండల స్వామిని వేడుకున్నారు.

## సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సూర్య ఆరోగ్య సంస్థ చత్రపతి యువజన సంఘ సహాకారంతో 120మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.దృష్టి లోపంతో 26మంది విద్యార్థులు ఇబ్బంది పడుతు న్నట్లుగా కంటి వైద్యులు శ్రీకాంత్ తెలిపారు.ఈ విద్యార్థులకు త్వరలో కంటి అద్దాలు అందిస్తామని సంస్థ ఫీ -కో-ఆర్డినేటకి వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, బోదన సిబ్బంది సురేంధర్, సాయిలు,సరిత, సౌజన్య, స్రవంతి, జయలక్ష్మి, రాజేశ్వర్, గంగారాం, భూషరీ, శివానంద్, రమేష్, సుమీలతో, చత్రపతి యువజన సంఘ అభ్యర్థులు బండారి నర్సింలు, వెంకటేష్, కిరన్,రాకెష్, ప్రవీణ్, పోతినపల్లి రాజు, సంతోష్, రాంకుమార్, మహేష్, సంపత్, నరేంధర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మరమ్మతుల కారణంగా, విద్యుత్ సరఫరాలో అంతరాయం, మాక్లూర్ మండలం పరిధి అన్ని సబస్టేషన్ లలో 24 -08- 2024. శనివారం సాయంత్రం గం 4 నుండి 6 వరకు యుంటుందని మాక్లూర్, నందిపేట్ మండలాల ఎడిఈ అశోక్, ఒక ప్రకటనలో తెలియజేశారు.

## విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో కేటాయించిన విధులను అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన కే శ్రీకళ, శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, శాఖా పరంగా కేటాయించిన విధులను అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.కాగా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన కె శ్రీకళ నిర్మల్ జిల్లా నుండి బదిలీపై జిల్లాకు వచ్చారు.

## సిపిఎస్ ను వెంటనే రద్దు చేయాలి




టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ళ సురేష్

భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ళ సురేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శంకర్ భవన్ పాఠశాలలో విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ 2003 నుంచి నియామకమైన ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన పెన్షన్ విధానం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. ఈ విధానాన్ని కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే రద్దు చేశాయని, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఎన్నికల హామీ లో సిపిఎస్ ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని కావున వెంటనే సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు రాములు మాట్లాడుతూ సీపీస్ రద్దు చేయాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లేశం, లింబయ్య, గోపి దామోదర్, గంగాధర్, శ్రీహరి రావు, రజిని, స్వర్ణలత, రాజేంద్ర ప్రసాద్, రాజయ్య, శ్రీనివాసరాజు, మాధవి, శ్రీలక్ష్మి, గంగా కిషన్, శాంతాబాయి, ఉపాధ్యాయు లు, సిబ్బంది పాల్గొన్నారు.

## డి ఎస్ పి రీజినల్ గా కండెల సుమన్



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

డి ఎస్ పి రీజినల్ ఇంచార్జ్ గా డొంకేశ్వర్ గ్రామానికి చెందిన సుమన్ నిజామాబాద్, నిర్మల్, కరీంనగర్, ఆదిలాబాద్, జిల్లాలకు అధిష్టానం నియమించిందని,మాక్లూర్ మండల ధర్మ సమాజ్ పార్టీ (డియస్పి) అధ్యక్షులు రమేష్ మహారాజ్ తెలియజేశారు. ఈ సందర్భముగా ఆయనకు మాక్లూర్ మండల డియస్పి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే ఆయనతో కలిసి మాక్లూర్ మండల వల్లభపూర్ గ్రామంలో, డి ఎస్ పి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో రాబోయే సంస్థాపన ఎన్నికల్లో పార్టీ బలోపేతా నికి చేయవలసిన విషయాల గురించి చర్చించడం జరిగింది. కార్యక్రమములో వీరితోపాటు,నందిపేట్ డియస్పి ఉపాధ్యక్షులు భూమేష్ పాల్గొన్నారని తెలియజేశారు .

TIMES OF VARTHA (24-08-24)MAA_times of varha main (13-2).qxd 8/24/2024 6:17 AM Page 5



# జింకల వాడలో 90 లక్షలతో పూర్తయిన నాలా రిటర్నింగ్

వాల్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జింకలవాడలో 90 లక్షల జిహెచ్ఎంసి నిధులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో వేసిన నాలా రిటర్నింగ్ వాల్ పనులు పూర్తయినందున స్థానిక సంక్షేమ సంఘం ప్రతినిధులతో, స్థానిక మహిళలతో కలిసి పరిశీలించడం జరిగింది. నాలా రిటర్నింగ్ వాల్ కట్టడం వల్ల, ఈ మధ్య కాలంలో వచ్చిన భారీ వర్షాలకు కూడా వర్షపు నీరు ఇళ్ళలోకి రాకపోవడం తో హాయిగా నిద్రపోయామని అందుకుకార్పొరేటర్ సతీష్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన బస్తీ వాసులు. కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ మొదటి దశలో మౌలిక వసతుల్లో భాగంగా రోడ్డు డ్రైనేజీ వాటర్ లైన్లు వేయడం జరిగింది. ఆ తర్వాత దీన్ దయాల్ నగర్ నుండి ప్రభాకర్ రెడ్డి నగర్ వరకు నాలాలన్నీ రిటర్నింగ్ వాల్ నిర్మించే పనులలో భాగంగా జింకలవాడ ప్రభాకర్ రెడ్డి నగర్, సమతానగర్ లో పనులు పూర్తి అయ్యాయి, అతి త్వరలో దీన్ దయాళ్ నగర్ లో కూడా నాలా రిటర్నింగ్ వాల్ పనులు ప్రారంభిస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, సుదర్శన్ రెడ్డి , యాదగిరి, బాల నరసింహ,సంతోష్, రమేష్, సురేష్, శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు..

# కొండాపూర్‌లో హైటెక్ వ్యభిచారం, గుట్టురట్టుచేసిన మాదాపూర్ పోలీస్‌లు




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

హైటెక్ వ్యభిచార ముఠా గుట్టును రట్టు చేసిన మాదాపూర్ పోలీసులు విదేశీ యువతులతో ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా ఆర్గనైజ్డ్‌గా వ్యభిచారం చేయిస్తున్న గ్యాంగ్ ఆటకట్టించారు. కొండాపూర్ ఒక ఇండి పెండెంట్ హౌస్‌లో గుట్టుగా గలీజు దందా సాగుతుం దన్న సమాచారంతో గచ్చి బౌలి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసులు దాడులు చేశారు. 17 మంది విదేశీ యువతు లను అదుపులోకి తీసుకుని, సేఫ్ హౌస్‌కు తరలించారు. వీరిలో కెన్యా దేశానికి చెందిన 14 మందితో పాటు ఉగాండా, టాంజానియా దేశాలకు చెందిన యువ తులు ఉన్నట్టు గుర్తించారు. వ్యభిచార ముఠా నిర్వా హకుడు శివ కుమార్‌తో పాటు ఇద్దరు విటులను పోలీసులు అరెస్టు చేశారు. లోకాంటో అనే వెబ్‌సైట్‌లో యువతుల ఫోటోలు పెట్టి విటులను రప్పిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. స్పాట్ నుంచి 4 మొబైల్ ఫోన్లు, 25 హెచ్ఐవీ కిట్లు, హుక్కా పాట్స్, 20 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. వ్యభిచార దందాలపై నగర వాసులు అప్రమత్తంగా ఉండాలని, ఇటువంటి సంఘటన ల గురించి తెలిస్తే తమకు సమాచారం అందించాలని పోలీస్ లు సూచించారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి




టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజికవర్గం కొంగరకలాన్ లో నెలకొల్పిన కేన్స్ ఎలక్ట్రానిక్ విడిభాగాల తయారీ పరిశ్రమను శుక్రవారం రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్, వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇతర ప్రముఖులతో కలిసి ఘనంగా ప్రారంభించడం జరిగింద.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు నూతన పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. నూతన పరిశ్రమల ఏర్పాటు కారణంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు దోహదపడుతుందని అన్నారు.

# కూకట్ పల్లి పోలీసుల అదుపులోకి యూట్యూబర్ వంశీ

**వీడియోలు, రీల్స్ చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు.. సీఐ ముత్తు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి, కే.పి.హెచ్.బి కాలనీ, సనత్ నగర్ రోడ్ల పై డబ్బులు విసిరేస్తూ రిల్స్ చేసిన యువకుడిని అదుపు లోకి తీసుకున్న కూకట్ పల్లి పోలీసులు. కే.పి.హెచ్.బి కాలనీ రోడ్డు నెం బర్ 1లో, కూకట్ పల్లి, సనత్ నగర్ ప్రాంతాలలో రద్దిగా ఉండే ప్రదేశలలో బైక్ మీద నుండి ఆకాశంలోకి డబ్బులు విసిరేస్తూ వీడియోలు తీసి బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేసి ఇన్‌స్టా గ్రామ్ లో అప్లోడ్ చేస్తున్న యువకులు. డబ్బుల కోసం రోడ్ల మీద జనాలు ఎగబడడంతో తీవ్రంగా ఇబ్బంది ఎదుర్కొన్న వాహనదారులు, ఇన్‌స్టాగ్రామ్ లో రీల్స్ చేస్తున్న వంశీ అనే యువకు డిని అదుపులోకి తీసుకున్న కూకట్ పల్లీ సి.ఐ ముత్తు, ఇప్పటికే వంశీ పైన పలు కేసులుఉన్న ట్లు సమాచారం, కేసు నమోదు చేసుకొని పోలీస్ లు దర్యాప్తు చేస్తున్న కూకట్ పల్లి పోలీస్‌లు.

# వరి పొలాల్లో కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

రైతులందరూ తప్పనిసరిగా తమ వరి పొలాలలో కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి సూచించారు. శుక్రవారం ఆయన చిర్రకుంట గ్రామంలోని బొలిశెట్టి శ్రీనివాస్ రైతుకు చెందిన వరి పొలంలో కాలిబాటలు తీయు విధానం, దాని ఉపయోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ, వరి పొలాలలో కాలిబాటలు తీయుట వలన వానాకాలం వరి పంటను ఎక్కువగా ఆశించు సుడిదోమా ఉధృతిని తగ్గించుకోవచ్చునని సూచించారు. అదేవిధంగా తూర్పు పడమరగా మడిలో ప్రతి రెండు మీటర్లకు 20 నుంచి 25 సెంటీమీటర్ల ఎడంతో కాలిబాటలు ఏర్పాటు చేసుకోవడంతో పంటకు గాలి, వెలుతురు, సూర్య రశ్మి బాగా అంది, పంట ఏపుగా పెరుగుతుందని, రైతులు ఎరువులు వేయడానికి, పురుగుల మందు పిచికారి చేసుకోవడానికి సౌకర్యంగా ఉండడంతోపాటు పంటను బాగా పరిశీలించుటకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు బొలిశెట్టి శ్రీనివాస్, గందె రాంచందర్, కోట్రంగి శ్రీనివాస్, సోదరి యాదగిరి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ సూచించారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల గ్రామంలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి, రిజిస్టర్లు, రికార్డులు, తరగతి గదులు, వంటశాల, ఆహార సామాగ్రిని పరిశీలించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి, మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని, ఆహారం తీసుకోవడానికి ముందు కచ్చితంగా చేతులు శుభ్రపరచుకునేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె మోహన్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అధికారికి ఘన సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి కార్పొరేట్ లో సిఎంసి జిఎం గా బాధ్యతలు నిర్వహించి, ఆగస్టు 31న పదవీ విరమణ పొందబోతున్న కార్పొరేట్ జిఎం మోహన్ రెడ్డిని శుక్రవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఏరియా ఇంచార్జ్ జిఎం రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేట్ జిఎం మోహన్ రెడ్డిని శాలువాతో, ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గతంలో ఏరియా జిఎం గా, నిజాయితీగల అధికారిగా మోహన్ రెడ్డి పేరు గడించారని, సింగరేణికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా ఏఐటీయూసీ, సిఐటియు, పలు కార్మిక సంఘాలు సైతం కార్పోరేట్ జిఎఫ్ మోహన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏఎస్ఓ ఎం రవీందర్, ఈ అండ్ ఎం ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఆర్కే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, ఐఈడీ డీజీఎం రాజన్న, సీనియర్ అధికారులు, ఏరియా ఉన్నత అధికారులు, ఏఐటీయూసీ, సిఐటియు, పలు కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ డే




**ఆలంబన వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు రూప మిట్టల్, కార్యదర్శి కవిత అగర్వాల్ ఆధ్వర్యంలో ముబారక్ నగర్ లోని ఆలంబన వృద్ధాశ్రమంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా వృద్ధాశ్రమంలో ఉంటున్న వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో ప్రముఖ వైద్యులు డాక్టర్ డి. అంజలి, డాక్టర్ ముక్క అనిత, డాక్టర్ అరుణ్ కుమార్ కట్ల ఆధ్వర్యంలో వృద్ధులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ డేను పురస్కరించుకొని ఇన్నర్ వీల్ క్లబ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా వృద్ధాశ్రమంలో ఉంటున్న వారిపట్ల శ్రద్ధ వహించడం అభినందనీయమన్నారు. ఈ ప్రాయంలో వారికి వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య సంరక్షణ విషయంలో ఈ విధంగా శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవ డమే కాకుండా మహిళలు సమాజ సేవ రంగంలో ముందు ఉండటం స్ఫూర్తి దయకమన్నారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యల పట్ల సలహా సూచనలు ఇచ్చిన డాక్టర్లను శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.




# ఎడపల్లిలో సీఎం రిలీఫ్ చెక్కులు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం కేంద్రంతో పాటు జానకంపేట్ గ్రామంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈమేరకు ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులిశ్రీనివాస్ శుక్రవారం ఆయా గ్రామాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...బోధన్ నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకొన్న లబ్ధిదారులకు ఒక కోటి 19లక్షల53 వేల,500నిధులు విడుదల అయ్యాయని ఎడపల్లి మండలంలో 65మంది లబ్ధిదారుల గాను 15 లక్షల 63 వేల రూపాయలు లబ్ధి చేకూరినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాధాకిషన్ గౌడ్, విజయ్ గౌడ్, ఎల్లయ్యయాదవ్, సత్యనారాయణ, భాస్కర్ రెడ్డి,గంగాప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల అన్ని రకాల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ఎండి అజీజ్ తెలిపారు. అజీజ్ జిల్లా అధ్యక్షునిగా కల ట్రస్మా మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా గ్రేస్ లిటిల్ హార్ట్స్ పాఠశాల డైరెక్టర్ డైరెక్టర్ వి శ్యాం కుమార్, ప్రధాన కార్యదర్శిగా లతా కోచింగ్ సెంటర్ లత శ్రీ, కోశాధికారిగా సారంగ రావు, గౌరవ అధ్యక్షులుగా సమ్మిరెడ్డి లను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం అజీజ్ మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు .ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ పాణి, జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి డి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు ఎస్ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు దేవన్న పాల్గొన్నారు.

## సంకట మోచన గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలోని వినాయక నగర్ కాలనీలో గల సంకట విమోచన గణపతి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో శుక్రవారంమాజీ మంత్రి మాజీ సభాపతి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్రాజ్ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంకట విమోచన గణపతి ఆలయాన్ని నిర్మించడం ఎంతో అభినందనీయమని, గణపతి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్, హన్మంతు , మండల అధ్యక్షులు షహీద్,,మాజీ ఎంపీపీ పవన్, పోతంగల్ మండల అధ్యక్షులు పుప్పల శంకర్,ఆనంద్, బీర్కూర్ గంగాధర్, డైరెక్టర్ రేంజర్ల సాయిలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# అర్ధరాత్రి గుప్తనిధుల కోసం త్రవ్వకాలు



-పూజల నిర్వహించి త్రవ్వకాలు

-భయాందోళనకు గురైన స్థానికులు

టైమ్స్ ఆఫ్ వార్త – చంద్రుగొండ





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో గురువారం అర్ధరాత్రి గుప్త నిధులు, లంకె బిందెల అన్వేషణ జరిగింది. అక్కడ పెద్ద గొయ్యి తవ్వడంతో పాటు పూజలు నిర్వహించడం జరిగింది శు క్రవారం ఈ దృశ్యాలు చూసిన స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ఈ సంఘటనకు పాల్పడిన 9 మంది వ్యక్తులను చంద్రుగొండ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి డిఎస్పి అబ్దుల్ రహమాన్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. దామరచర్లకు చెందిన క్రరీ రామకృష్ణ అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన బేతి నీలయ్యను కలిసి మీ జామాయిల్ తోటలో లంకె బిందెలు ఉన్నాయి కాబట్టి కొంత నగదు ఇస్తే పూజారులను తీసుకువచ్చి బయటకు తీస్తామని నమ్మించాడు. దీంతో నీలయ్య కొంత నగదు రామకృష్ణకు ఇచ్చాడు అనంతరం రామకృష్ణ కారేపల్లి మండలం టేకులగూడెం కు చెందిన భూక్య రమేష్ అతని అనుచరులు బానోతు రామకృష్ణ,బానోతు నాగేశ్వరరావు తో పాటు విస్సన్నపేటకు చెందిన యుగంధర్ అతని అనుచరులు చక్రవర్తి రాం బాబు సంప్రదింపులు జరిపి నిధులు తీసేందుకు ఒప్పందం చేసుకున్నాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి తవ్వకాలు ప్రారంభించగా శుక్రవారం తెల్లవారుజామున నీలయ్య 50,000 తీసుకొని వెళ్ళాడు. 9 అడుగుల ఒక గొయ్యిన తవ్వగా నిధులు దొరకలేదు మరోసారి తవ్వకాలు జరపాలని మరికొంత నగదు సిద్ధం చేయాలని రామకృష్ణ కోరాడు. వీరిపై అనుమానం రావడంతో నీలయ్య పోలీసులకు సమాచారం ఇచ్చాడు దీంతో పోలీసులు నిందితులను పట్టుకొని స్టేషన్ కు తరలించారు. ఈ ఘటనలో పాల్గొన్న తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి లోహాలు కనిపెట్టే మెటల్ డిటెక్టర్ గొడ్డలి, గడ్డపార, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి వెల్లడించారు. ఈ ఘటనలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు. ఈ సమావేశంలో సిఐ ఇంద్రసేనారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ స్వప్న సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఏడీఏ గా బాధ్యతలు చేపట్టిన రమాదేవి

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజువెంకన్న)



తుంగతుర్త నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాలకు ఏడిఎగా బాధ్యతలు చేపట్టిన ఏడిఏ రమాదేవి పత్రిక సమావేశంలో మాట్లాడుతూ నేను గతంలో రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల మండలంలో పనిచేస్తూ బదిలీపై తుంగతుర్తి నియోజకవర్గంకు రావడం జరిగిందన్నారు తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని తిరుమలగిరి,నాగారం జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్, మండలాలలోని అగ్రికల్చర్ అధికారులు అన్ని మండలాలలోని ఆఫీసులలో రైతులకు అందుబాటులో ఉండాలని రైతులు పండించే పంటలకు సంరక్షణ చర్యలు తెలియపరుస్తూ వారికి అందుబాటులో ఉంటూ సబ్సిడీపై వచ్చే విత్తనాలను అన్ని మండలాలలోని పురుగు మందుల షాపులలో సరసమైన ధరలకు అమ్మే విధంగా చర్యలు చేపడుతూ అన్ని మండలాలలోని పురుగుమందుల షాపులలో యూరియా కొరత లేకుండా రైతులకు అందివ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు ప్రభుత్వంగా రైతులకు సబ్సిడీపై ఆయిల్ ఫామ్ తోటలను నెలకొల్పటం, పూల మొక్కలు కొన్ని రకాల కూరగాయల పంటలు పండించడానికి వాళ్లకు మెలకువలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి మండలంలోని అగ్రికల్చర్ అధికారులు అందరు రైతులకు అందుబాటులో ఉండాలని హెచ్చరించారు.

## ఓటర్ జాబితా సవరణ పక్కాగా నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



ఈ నెల 20 నుంచి వచ్చే అక్టోబర్ 18 వరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తహశీల్దారు అనిశెట్టి పున్నం చందర్ తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బూత్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటా సర్వేతో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి పరిశీలించి కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పు, తప్పులు సవరణ వంటి పనులు నిర్వహించడం జరుగుతుందని, ఒకే చిరునామాపై ఎక్కువ ఓట్లు వంటి అంశాలపై ప్రతేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. బూత్ లెవల్ ఆఫీసర్లు తమ ఉన్న బి.ఎల్.ఓ. యాప్ లో ఓటర్ల వివరాలను నమోదు చేయడం జరుగుతుందని తెలియచేస్తూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎల్ రాజు, ఎంపిఓ వివి ఎస్ శాస్త్రి, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రాల ఆకస్మిక తనిఖీ

టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్:



గ్రేటర్ వరంగల్ 41డివిజన్ ప్రాంతంలోని ఉర్సు బొంద్రాయి, హరిజనవాడ-2 అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి ఆకస్మికంగా సందర్శించి, తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాలలోని గుడ్లు, పాలు, బాలామృతము, బాలామృతము ప్లస్, స్నాక్స్‌లను పరిశీలించటం జరిగిందన్నారు. అన్ని కూడా బాగానే ఉన్నవి. హక్కుదారులకు వెంటనే వాటిని పంపిణీ చేయవలసిందిగా అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. స్థానికంగా లేని హక్కుదారులకు గుడ్లు ఆలస్యంగా ఇవ్వడం వల్ల లేదా హక్కు దారులు ఆలస్యంగా వాడడం వల్ల పాడయ్యే ఆస్కారం ఉంటుంది. టి.హెచ్.ఆర్. ఇవ్వవలసిన సమయములో హక్కుదారులు లేకపోతే వారికి ఆప్సెంట్ పెట్టాలని టీచర్లకు సూచించారు. అమ్మపేరు మీద ఒక చెట్టు కార్యక్రమంలో భాగంగా చెట్టు నాటారు. ఈ కార్యక్రమంలో టీచర్లు మమత, సుజాత, స్వర్ణలత, ఆయాలు పరిపూర్ణ వాణి, సుజాత, పుష్ప, పిల్లలు పాల్గొన్నారు.

## జానపద కళల్ని కాపాడాలి

### ప్రపంచ జానపద దినోత్సవంలో వక్తలు



టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్:

ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వరంగల్ రైల్వేస్టేషన్ రోడ్ లోని బాపూజీ హాల్ లో సీనియర్ కళాకారులకు సన్మాన కర్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సకలకళా సాంస్కృతిక మండలి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలోని టీవీ సినిమాకు మూలం మన జానపద కళారూపాల్లో ఉందని, నాటి తోలు బొమ్మలాటనే నేటి సినిమా అని అన్నారు. కానీ నేటి సమాజంలో జానపద కళారూపాలకు ఆదరణ కరువైందని, అంతరించి పోతున్న జానపద కళారూపాలను కాపాడుకోవాలని, కళారూపాలకు ఆదరణ కరువై, పోషణ కరువైన కళాకారులను ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. కళాకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, దాని ద్వారా కళాకారులకు చేయూతను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణా ఉద్యమ కళాకారులు బుల్లెట్ వెంకన్న మాట్లాడుతూ.. ప్రజల వెన్నంటి ఉండి ప్రతి సందర్భంలో ఉద్యమానికి ఊతంగా నిలబడింది పాట అని అన్నారు. అనంతరం సీనియర్ కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు లింగాల ఇమ్మనియల్, గడ్డం శరత్, తోట రవి, సమ్మక్క, అమ్మ కుమార్, అగస్టిన్, కరుణాకర్, నరసింహస్వామి, కుమార్, కుంట ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్‌కు నిజమైన సైనికులు సేవాదళ్ సభ్యులు

### దేశంలో.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సేవాదళ్ క్రియాశీల పాత్ర వహిస్తుంది

### నామినేట్ పదవుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో సేవాదళ్ సభ్యులకు సీట్లు కేటాయించాలి

### రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి



భారత కాంగ్రెస్ పార్టీకి సేవదళ్ నిజాయితీ కలిగిన సైనికులు అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్లో రాష్ట్ర సేవా అధ్యక్షులు మిద్దెల జితేందర్ రాష్ట్ర అధ్యక్షులుగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1931లో సేవ దళ్ ను భారత కాంగ్రెస్ పార్టీ ఫ్రంట్ ఆర్గనైజేషన్ గా గుర్తించి స్వయాన ఆ రోజుల్లో సేవాదల నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించేనారని ఆయన గుర్తు చేశారు. దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియను పునరుద్ధరింపజేసేందుకు ఎంతగానో కృషి చేసిందని, అయితే ఆయా రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఫ్రంట్ ఆర్గనైజేషన్ అయినా సేవా నాయకులను, వారు చేసిన సేవలను మర్చిపోవడం ఈ రోజుల్లో ట్రెండ్ గా మారిందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు అదే భారతీయ జనతా పార్టీలో దాని అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ సంఘ విషయంలో బిజెపి హరిత రాష్ట్రాల్లో కీలకమైన పదవుల్లో నియమించటంతో ఆ పార్టీ బలోపేతం అవ్వడానికి ఆర్ఎస్ఎస్ తోడ్పడుతుందన్న విషయం కాంగ్రెస్ పార్టీ మరిచిపోతుందని ఆయన గుర్తు చేశారు. భారత దేశ ప్రథమ ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వంటి దేశ రాజకీయ నాయకుల నుండి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం పొందే ముందు సేవాదళ్ లో శిక్షణ పొందిన తదనంతరమే క్రియాశీల రాజకీయాలలో పాల్గొనేందుకు కాంగ్రెస్‌లో సభ్యత్వం పొందే వారిని పిట్టల బాలరాజ్ గుర్తు చేశారు. పదవులు అలంకరించిన అగ్ర నేతలు సేవాదళ్ నాయకులకు నామినేట్ పదవుల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎఐసిసి అధినాయకత్వం ఎన్ఎస్‌యుఐ, యువజన కాంగ్రెస్ నాయకులకు కల్పించే కోట తదకనుగుణంగా సేవాదళ్ కు కూడా కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. సేవ దట్ కాంగ్రెస్ స్థాపించిన నాటి నుండి జాతీయ జెండా మోసే సంరక్షకులుగా మిగిలిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. సేవాదళ్ భావజాలానికి కట్టుబడి ఉన్న నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించి కల్పించకపోవడంతో వారు అసంతృప్తికి లోనయ్యే అవకాశం ఉందని, విషయాన్ని గమనించాలని పార్టీ అధినాయకత్వంతో కోరారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించిన చారిత్రాత్మక భారతదేశంలో కూడా ప్రజలను నాయకులతో కనెక్ట్ చేయడంలో సేవా ముఖ్యపాత్ర వహించిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామస్థాయి నుండి విస్తరించి ఉన్న సేవల పార్టీ అభ్యర్థుల విజయాల కోసం కృషి చేయబోవున్నదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మధు, మహిళ సేవ అధ్యక్షురాలు కే శకుంతలా రెడ్డి యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ వాజిద్ మహిళా సేవకురాలు సంగీత రాజమణి జిల్లా ఉపాధ్యక్షురాలు రవీందర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేయూత

టైమ్స్ఆఫ్ వార్త–వర్ధన్నపేట:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రం 11వ డివిజన్ లోని నిరుపేద కుటుంబానికి చెందిన ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి కుమారుడు రాహుల్ రెడ్డి (21) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం రాహుల్ రెడ్డి తల్లిదండ్రులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారికి 50 కేజీల బియ్యము, 15 లీటర్ల వంటనూనె వస్తువులను అందించారు. ఎల్లవేళలా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ మీ కుటుంబానికి అండగా ఉంటామని, సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేతకుల మధుకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, కోమలగిరి రాము, కోలా సంపత్, సిలువేరు శ్రీధర్ యాదవ్, మైస వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుర హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన తహశీల్దార్

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మండల పరిధిలోని జానకిపురం ఎస్సీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని శుక్రవారం సాయంత్రం సుమారు ఏడు గంటల సమయంలో మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సంధర్బంగా తహశీల్దారు హాస్టల్ ల్లో విద్యార్థుల యెక్క వివరాలూ తెలుసుకున్నారు. వారికి అందించే బియ్యం, పప్పులు, నూనెలను పరిశీలించారు. అనంతరం భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. రోజు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. పిల్లలకు క్రమం తప్పకుండా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. చుట్టు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మంచిగా చదువుకోని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.



## దాడిచేస్తే తిప్పికొడ్తం!

(మొదటి పేజీ తరువాయి)..

వాళ్లు గమ్మున ఉన్నారు. ఇందులో దుర్మార్గం ఏంటంటే.. డ్యూటీలో ఉన్న పోలీసులు రైతుల నిరసన శిబిరం టెంట్లు కూల్చివేసి, రాళ్లు రువ్వి.. ఆ గూండాలకు వత్తాసు పలకడం. ఇది రేవంత్‌రెడ్డి అనే ఓ పిరికిపంద పాలనకు నిదర్శనం' అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.






జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
24-08-2024




## రైతు నిరసన కార్యక్రమానికి భారీగా తరలి రావాలి

### రైతు ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - ఆర్మూర్



ఆర్మూర్ లో శ్రీ సాయి గార్డెన్స్ వద్ద జరగ బోయే రైతు నిరసన కార్యక్రమానికి ఆర్మూర్ ప్రాంత రైతాంగం భారీగా తరలి రావాలని కోరుతూ ఆర్మూర్ రైతు ఐక్య కార్యచరణ కమిటీ పిలుపునిచ్చింది. చాలా గ్రామాల్లో రైతు సంఘాలు తీర్మానం చేసుకొని వస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కోరేది ఏమనగా రైతు ఐక్య కార్యాచరణకమిటీ తరపున ఏదైనా గ్రామాన్ని చేరుకోని పక్షంలో మా గ్రామానికి ఎవరు రాలేదని భావించవద్దన్నారు. ఇది మన రైతుల కార్యక్రమం అని భావించి భారీ ఎత్తున తరలి రావలసిందిగా కోరుతున్నారు. మన లక్ష్యం షరతులు లేని రెండు లక్షల రుణ మాఫీ, రైతు భరోసా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాబట్టి రైతులు వేలాదిగా తరలి వచ్చి మన నిరసన బాణీని ప్రభుత్వానికి వినిపించాలని కొలుపునిచ్చారు. ఇది పూర్తిగా రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న కార్యక్రమము అని, కేవలం రైతు సమస్యల పరిస్కారమే ఈ కార్యక్రమ ఉద్దేశమని స్పష్టం చేస్తున్నామన్నారు. అదేవిధంగా రైతాంగం అంతా శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్దంగా మన నిరసన ఉండాలని తెలిపారు.

# మారని పంచాయతీ కార్యదర్శి పనితీరు!

- అంతా నా ఇష్టం.. అంటూ అధికారుల ఆదేశాలు బేఖాతర్.!
- డెత్ సర్టిఫికెట్ కోసం వృద్ధుడు పడిగాపులు..
- మెమో జారీ చేసినా కానీ పనితీరు మార్చుకోని వైనం..
- ఈ ఘటనపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే?

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్









మండల పరిధిలోని చిన్న బీరవల్లి గ్రామానికి చెందిన గ్రామ కార్యదర్శి పై రెండు రోజుల క్రితం "కార్యదర్శి రూటే సపరేటు" అన్న శీర్షికన ప్రచూరించిన కథనానికి స్పందించిన మండల అధికారులు కార్యదర్శి మెమో జారీ చేయడం జరిగినది. మెమో అందుకున్న తర్వాత కూడా కార్యదర్శి పని తీరులో ఎలాంటి మార్పు రాకపోవడంతో కార్యదర్శికి మండల పరిషత్ కార్యాలయ అధికారులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని గ్రామస్తులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బందికి సమయపాలన అనేది చాలా ముఖ్యం. సమయపాలన లేకుండా విధులు నిర్వహిస్తున్నారని కొన్ని కార్యాలయాల్లో బయోమెట్రిక్ విధానాన్ని కూడా తీసుకురావడం జరిగింది కానీ ప్రస్తుతానికి గ్రామపంచాయతీలో పని చేసే కార్యదర్శులకు బయోమెట్రిక్ విధానం లేకపోవడం వలన వారి పాలిట వరంగా మారింది దీన్నే ఆసరాగా తీసుకొని కార్యదర్శులు ఇష్టారాజ్యంగా సమయపాలన పాటించకుండా వారి ఇష్టం వచ్చిన రీతిలో విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం చిన్న బీరవల్లి గ్రామంలో యడవల్లి వెంకటేశ్వర్లు, అనే వృద్ధుడు ఇటీవల మరణించిన తన అల్లుడు మరణం ధ్రువీకరణ పత్రం కోసం వచ్చిన లబ్ధిదారులు కార్యదర్శి కోసం సుమారు రెండు గంటలు వేచిచూసిన కానీ కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో కార్యదర్శి పనితీరుపై మీడియా ముందు వాపోయారు. కార్యదర్శి ప్రతిరోజు ఇలాగే విధులకు ఆలస్యంగా రావడం, నిర్ణీత సమయం కంటే ముందే వెళ్లిపోవడం, రైతు వేదికలో విశ్రాంతి తీసుకోవడం బోనకల్ మండల కేంద్రంలో మీటింగ్ ఉందంటూ ఇంటికి వెళ్ళటం లాంటి పనులు చేస్తున్నారని గ్రామస్తులు తెలియజేశారు. మెమో ఇచ్చిన కానీ కార్యదర్శి పనితీరులో మార్పు రాకపోవడంతో మండల పరిషత్ కార్యాలయ అధికారులు అండదండలుతోనే కార్యదర్శి ఇలా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుమార్లు కార్యదర్శి పై మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదులు ఇచ్చినా కానీ కార్యదర్శి పై ఎలాంటి చర్యలు తీసుకోవడం పోవటంపై అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా మండల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని,గ్రామస్తులు కోరుతున్నారు.

## బదిలీపై వచ్చిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ స్వామికి స్వాగత సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతుల బదిలీలలో భాగంగా వర్ని మండలంలోని జలాల్పూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ కు బదిలీ అయిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ స్వామి కుమార్ కు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగత సన్మానం చేశారు. మండల నోడల్ ఆఫీసర్ దుర్కి సాయిలు ఆధ్వర్యంలో ఆయనకు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వామి కుమార్ తనను సన్మానించిన అందరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వద్దేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ జన్నపల్లి సాయిలు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటలను సాగు చేయండి అధిక లాభలను పొందండి

### రైతులు అందరికి రుణమాఫీ చేస్తాం

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. ఆయిల్ పామ్ మేఘ ప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా మండల పరిధిలోనీ ఫణిగిరి గ్రామం లో కమటం జయమ్మ పిలిప్స్ నూతనంగా సాగు చేస్తున్నటువంటి ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమంను అయన ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూ.4200 చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వబడును. గరిష్టంగా ఒక రైతుకు 12:50 ఎకరాల వరకు డ్రిప్పు రాయితీ వర్తిస్తుందనీ నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్న ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు.

### అందరికి రుణమాఫీ చేస్తాం

రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడవద్దని మండలంలోని వ్యవసాయ అధికారులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు రుణమాఫీ కానీ వారు వివరాలు ఇచ్చినట్లు అయితే వాటిని పరిష్కారం చేస్తామన్నారు. రెండు లక్షలు పైన ఋణం ఉన్న రైతులు బ్యాంకు వారికీ మీరు కట్టాల్సిన ఋణం చెల్లించినట్లు అయితే ప్రభుత్వం చేయాల్సిన రెండు లక్షలు మాఫీ అవుతాయ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానఅధికారి టి నాగయ్య, ప్రాంతీయ ఉద్యాన అధికారులు ఎం మహేష్, ప్రమిత , మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్, ఆయిల్ సీడ్స్ ఆఫీసర్ శ్రీకాంత్, ఉద్యాన శాఖ సిబ్బంది నరహరి, నరేష్,పతంజలి ఆయిల్ పామ్ డి జి ఎం బి యాదగిరి, మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్,క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, భద్రాచలం,కరుణాకర్ రైతులు రవీందర్, అశోక్ రెడ్డి, మల్యాల అశోక్, జలెండర్ రెడ్డి, జగదీష్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గంలో అధికార ప్రతిపక్షాల రాజకీయాలకు వేదికగా మారిన

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం

- రుణమాఫీ పై ఒకరిపై మరొకరు ఆరోపణలు ప్రత్యారోపణలు
- దేవాలయాన్ని అపవిత్రం చేశారంటూ నీళ్లతో శుద్ధిచేసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అతని అనుచర గణం
- ఆలయ నిబంధనను ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య ఉల్లంఘించారంటూ భువనగిరి డీసీపీకి లిఖితపూర్వక ఫిర్యాదు చేసిన మాజీ డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మాజీ మంత్రి హరీష్ రావు అతని తోపాటు ఎమ్మెల్యేలు రాష్ట్ర ముఖ్య నాయకులు.. మరొకరేమో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మీ ఇద్దరూ వారి వారి పార్టీలో అగ్ర నాయకులుగా కొనసాగుతున్నారు కొనసాగిన వారే. కాగా అధికార ప్రతిపక్షాల మధ్య ప్రభుత్వ పాలసీలను తీసుకొని ఒకరిపై ఒకరు ఆరోపణలు పద్యారోపణలు తో పచ్చ గడ్డి వేస్తే బహుమనే స్థాయికి ఇరుపక్షాల మధ్య బైరం కొనసాగుతున్న విషయం పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు రాష్ట్ర రైతాంగానికి రుణమాఫీ విషయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా రైతన్నలతో ధర్నాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తో పాటు మరో ఐదుగురు శాసనసభ్యులు శాసన మండల సభ్యులతోపాటు రాష్ట్రాన్ని చెందిన టిఆర్ఎస్ అగ్ర నేతలు రుణమాఫీ అమలు చేయాలంటూ ఆలేరులో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని, పూజలు నిర్వహించి బయటికి వచ్చారని ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తో రాష్ట్ర ,మండల మాజీ టిఆర్ఎస్ పార్టీ నేతలు భువనగిరి డిసిపికి శుక్రవారం అతని కార్యాలయంలో కలిసి నిఖితపూర్వక తెలియజేశారు. మంత్రి హరీష్ రావు అతని అనుచరుగణం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేసిన విషయం తెలుసుకున్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ బిర్ల ఐలయ్య అతని అనుచర గణంతో ఆలయ నిబంధనలను ఉల్లంఘించి గుట్ట క్రింది భాగంలో ఐదు ట్యాంకర్ల నీళ్లని తీసుకెళ్లి యాదాద్రి కొండపై ఆలయ అధికారుల అనుమతి లేకుండా రాజకీయపరమైన ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టారని గొంగిడి మహేందర్ రెడ్డి అతని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిబంధన మేరకు చంద్ర, సూర్య గ్రహణాలు ఏర్పడినప్పుడు ఆలయ పరిసర ప్రాంతాలను శుద్ధిచేసి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయాలను తెరుస్తారు. అంతేగాక ఎవరిని అకాల మరణం సంభవిస్తే దేవాలయ ప్రాంగణాన్ని నీళ్లతో ఆలయ అర్చకులు శుద్ధిచేసి పూజలు నిర్వహించిన మాత్రమే భక్తులకు పూజలు నిర్వహించేతకు అనుమతిస్తారు. అందుకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకులు వారికి వారే నిబంధనలను అతిక్రమించి శుద్ధి చేయడం దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలను ఉల్లంఘించినట్లేనని వారు డిసిపికి ఇచ్చిన ఫిర్యాదులో ఆరోపించారు. మీరు చెప్పిన శుద్ధి కార్యక్రమం వల్ల దేవాలయ దర్శనానికి వచ్చే వేలాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఫిర్యాదులు పేర్కొన్నారు. అందుకుగాను బీర్ల ఐలయ్య అతని అనుచరులైన కాంగ్రెస్ పార్టీ నాయకులపై చట్టాల ప్రకారం వారిపై కేసు నమోదు చేయాలని కోడి మహేందర్ రెడ్డి డిసిపి తో కోరారు. ఆలయ శుద్ధి పేరుతో నిబంధనలను ముల్లంగించడం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుతో పాటు పాల్గొన్న ప్రస్తుత శాసన సభ్యులు శాసనమండలి సభ్యులను అవమానించడమేనని, అందుకు గాను వారిపై చట్టపర చర్యలు చేపట్టాలని గొంగిడి మహేందర్ రెడ్డి భువనగిరి డిసిపి మహేష్ చంద్రతో కోరారు. ఎందుకు గాను ఆలేరు ఎమ్మెల్యే పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతాంగానికి ఇచ్చిన హామీలను




ఒకటి ఒకటిగా అమలు చేస్తున్నామని అంతేగాక 15 ఆగస్టు లోపు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ అంచలంచెలుగా రుణమాఫీ చేయడం పట్ల టిఆర్ఎస్ నాయకులకు కంట ఏవగింపుగా ఉందని ఎమ్మెల్యే ఆరోపించారు. వేలాదిమంది యువకుల ప్రాణ త్యాగాలతో, సోనియమ్మ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ తెచ్చుకుంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల సంపదను దోచుకోవడమే గాక రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా మిగిలిస్తే, తమ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంచలు అంచెలుగా గాడిలో పెడుతూ రైతులకు ఇచ్చిన హామీలు అన్నిటిని నెరవేస్తున్నామని ఎమ్మెల్యే ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఏది ఏమైనా అధికారపక్షం ప్రతిపక్షాల మధ్య రోజు చోటు చేసుకుంటున్న ఆరోపణలు ప్రత్యారోపణలను ప్రజలు ఆసక్తికరంగా పరిశీలిస్తున్నారు. ఏది ఏమైనా యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉండటం, అందుకు స్థానిక పోలీసులు ఎవరి మీద ఎటువంటి చర్యలు చేపట్టాలో తెలియక సతమత మారుతున్నట్లు విశ్వసించిన సమాచారం.

## ఇంటింటికి ఇంటర్నెట్ !

(మొదటి పేజీ తరువాయి)..

నడుస్తుంటే మిగితా ప్రాంతాల్లో రింగ్ ఆర్కిటెక్చర్ ఆధారంగా టీ-ఫైబర్ నడుస్తోందన్నారు. ఈ రీత్యా నెట్‌వర్క్ సమర్థ నిర్వహణ, వినియోగం కోసం సకాలంలో ఎన్ఓఎఫ్ఎన్ మొదటి దశ మౌలిక సదుపాయాలకు అందించాలని ప్రతిపాదించారు. ఎన్ఓఎఫ్ఎన్ మొదటి దశను భారత్ నెట్ 3 ఆర్కిటెక్చర్‌కు మార్చడానికి గతేడాది అక్టోబరులో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ పంపించిందని గుర్తు చేశారు. ఆ డీపీఆర్ త్వరగా ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. భారత్ నెట్ 3 ద్వారా రాష్ట్రంలోని 33 జిల్లాల పౌరులకు ఈ-గవర్నెన్సును అందించగలుగుతామని భరోసా ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలకు హై-స్పీడ్ ఇంటర్నెట్ సదుపాయాల కల్పనకు ఉద్దేశించిన భారత్ నెట్ ఉద్యమి పథకాన్ని టీ-ఫైబర్ కు వర్తింపజేయాలని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

### అంతర్జాతీయ స్టేడియాలకు వేదిక

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్, సరూర్ నగర్ స్టేడియం, ఎల్బీ స్టేడియం, కేవీబీఆర్ ఇండోర్ స్టేడియం, ఓయూ క్యాంపస్, జింఖానా గ్రౌండ్, హుస్సేన్ సాగర్ తదితరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈత కొలనులు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలు, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్స్, షూటింగ్ రేంజ్, ఫుట్‌బాల్ గ్రౌండ్స్, స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్, ఇతర క్రీడలకు వసతులు ఉన్నాయని కేంద్ర మంత్రి మాండవీయకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో వివిధ కేటగిరిల ఫైవ్ స్టార్ హౌటళ్లు ఉన్నాయని, విమాన, రైలు సర్వీసులతో అనుసంధానమై ఉందని తెలిపారు. 2002లో నేషనల్ గేమ్స్, 2003లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలటరీ గేమ్స్ హైదరాబాద్‌లో నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. వీటన్నింటని పరిగణనలోకి తీసుకొని భవిష్యత్‌లో ఒలింపిక్స్, ఆసియన్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్ తెలంగాణలో నిర్వహించే అవకాశం ఇప్పించాలని, 2025, జనవరిలో నిర్వహించే ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు హైదరాబాద్‌కు అవకాశం ఇవ్వాలని కేంద్ర మంత్రి మాండవీయకు సీఎం రిక్వెస్ట్ చేశారు.

### ఖేలో ఇండియా స్కీంలో నిధులు పెంచండి

రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ఖేలో ఇండియా స్కీం కింద నిధుల విడుదలను పెంచాలని కేంద్ర మంత్రి మాండవీయను సీఎం కోరారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం, సెంట్రల్ యూనివర్శిటీలోని షూటింగ్ రేంజ్, ఎల్‌బీ స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో మౌలిక వసతుల అభివద్ధికి తాము ఇప్పటికే పంపించిన డీపీఆర్‌లను ఆమోదించాలని కేంద్ర మంత్రిని కోరారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణకు అవకాశం ఇవ్వండి తెలంగాణ యువతలోని క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మాండవీయకు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.